# తెలంగాణ ప్రభుత్వం

## TREIS, SC, ST, BC సంక్షేమ మరియు విద్యాశాఖ గురుకుల విద్యాలయాలలో 2018-19 సంవత్సరమునకు 5వ తరగతిలో ప్రవేశమునకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష (TG Gurukul CET-2018) ప్రోస్పెక్టస్

కేజి టూ పీ.జి. మిషన్‌లో భాగంగా బంగారు తెలంగాణ రూపొందించే క్రమంలో దళిత, గిరిజన, వెనుకబడిన తరగతుల మరియు ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు బంగారు భవిష్యత్తును వేయడానికి ప్రభుత్వం వందలాదిగా గురుకులాలను స్థాపించి, సకల సౌకర్యాలను కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తోంది. వివిధ శాఖల ఆధ్వర్యంలోని గురుకుల పాఠశాలల్లోని విద్యార్థులను ఆణిముత్యాలుగా తీర్చిదిద్దుతూ 21వ శతాబ్దపు సవాళ్ళను సమర్థవంతంగా ఎదుర్కొనేలా తర్ఫీదు ఇస్తున్నాయి.

**వివిధ ప్రభుత్వ శాఖలు నిర్వహిస్తున్న గురుకులాల ప్రత్యేకతలు :**

1. సమర్థులు, సుదీర్ఘ అనుభవజ్ఞులు అయిన ఉపాధ్యాయులచే ఇంగ్లీషు మీడియంలో బోధన
2. 24 గం॥ ఉపాధ్యాయుల పర్యవేక్షణ.
3. ఐ.ఐ.టి, ఎంసెట్, నీట్ వంటి అనేక జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు నిపుణులతో శిక్షణ ఇప్పిస్తూ ఉత్తమ ర్యాంకులతో ప్రతిష్ఠాత్మకమైన విద్యాసంస్థల్లో ప్రవేశాలు కల్పించుట.
4. సెంట్రల్ యూనివర్శిటీలు, EFLU, DELHI UNIVERSITY, APU, TISS, NALSAR వంటి ప్రతిష్ఠాత్మకమైన విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందేలా పోటీ పరీక్షలకు వేసవి క్యాంపుల ద్వారా శిక్షణ.
5. విద్యార్థుల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని పరిష్కరించడానికి హౌస్ మాస్టర్ / హౌస్ పేరెంటు వ్యవస్థ.
6. పాఠ్యాంశాలతో పాటు సహ పాఠ్యాంశాలు, క్రీడలు మొ॥వాటిపై ప్రత్యేక శ్రద్ధ.
7. యోగ, శారీరక విద్య (ఫిజికల్ ఎడ్యుకేషన్) మార్షల్ ఆర్ట్స్‌లలో శిక్షణ ఇప్పించుట.
8. తరగతి గదిలో చదువుతోపాటు క్షేత్ర పర్యటన ద్వారా, తోటి విద్యార్థుల ద్వారా, ప్రయోగశాలల ద్వారా చదువుకొనే అవకాశం కల్పించుట.
9. చదువుతోపాటు సహ పాఠ్యాంశాలు, క్రీడలు, లలితకళలు, వైజ్ఞానిక ప్రదర్శనలు, యూత్ పార్లమెంట్ వంటి కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం.

## విద్యార్థులకు కల్పించే ఉచిత సౌకర్యాలు : *

1) సన్నబియ్యంతో పాటు మటన్, చికెన్, కోడిగుడ్లు, అరటిపండ్లు వంటి అన్ని పోషక విలువలతో కూడిన చక్కటి రుచికరమైన ఆహారమును అందించుట.

2) విద్యార్థుల స్టేషనరీ(పెన్నులు, పెన్సిల్స్, రికార్డు పుస్తకాలు మొదలగునవి), పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు

3) 3 జతల స్కూల్ యూనిఫాంలు సరఫరా.

4) పి.టి. డ్రెస్, ట్రాక్ సూట్, స్పోర్ట్స్ షూ మరియు ఇతర సౌకర్యాల కల్పన.

5) ప్లేట్, గ్లాస్, బెడ్‌షీట్, పరుపులు, దిండులు, బ్లాంకెట్‌లు, ట్రంక్ బాక్స్‌ల సరఫరా.

6) విద్యార్థినీ, విద్యార్థులకు సబ్బుల కొనుగోలుకు పైసల పంపిణీ మొదలైనవి.

7) అత్యున్నత / అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులతో పాటు విద్యా విహార యాత్రలకు అవకాశం కల్పించుట.

*పై సౌకర్యాలు అన్ని యాజమాన్యాలలోని గురుకుల పాఠశాలల్లో అందించేందుకు ప్రభుత్వస్థాయిలో కృషిజరుగుతున్నది.

## వివిధ గురుకులాల్లో సీట్ల రిజర్వేషన్స్ ఈ విధంగా ఉంటాయి.

| క్ర. సం. | సంస్థ పేరు | ఎస్సీ | బిసి-సి | ఎస్టీ | బిసి | ఇతరులు (ఇబిసి) | మైనారిటీ | అనాధ (ఆర్ఫన్) | పి.హెచ్.సి. | సైనికోద్యోగుల పిల్లలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు (232) | 75% | 2% | 6% | 12% | 2% | 3% | - | - | - |
| 2 | గిరిజన సంక్షేమ గురుకులాలు (88) | 12% | - | 80% | 5% | 3% | - | | | |
| 3 | బిసి సంక్షేమ గురుకుల పాఠశాలలు (142) | 15% | 3% | 6% | 71% (ఎ-20% బి-28% డి-19% ఇ-4%) | 2% | - | 3% | - | - |
| 4 | టి.ఆర్.ఐ.ఐ.ఎస్. గురుకుల (జనరల్) పాఠశాలలు (35) | 15% | - | 6% | 29% | 41% | - | 3% | 3% | 3% |

## గురుకులాలల్లో 5వ తరగతిలో ప్రవేశానికి సంబంధించిన సమాచారం :

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ గురుకుల విద్యాలయ సంస్థలచే నడుపబడుచున్న 497 గురుకుల పాఠశాలల్లో 2018-19 విద్యా సంవత్సరానికి 5వ తరగతి (ఇంగ్లీషు మీడియం-తెలంగాణ స్టేట్ సిలబస్)లో ప్రవేశానికి దరఖాస్తులు కోరబడుచున్నవి. ప్రవేశ పరీక్ష 08-04-2018 నాడు ఉదయం 11:00 గం॥ల నుండి మధ్యాహ్నము 1:00 గం॥ వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్ణయించబడిన అన్ని పరీక్షా కేంద్రాలలో నిర్వహించబడును.

### I) అర్హత :

1) **వయస్సు :**

ఎ) ఓ.సి. మరియు బి.సి. కులాలకు చెందిన అభ్యర్థులు 01-09-2007 మరియు 31-08-2009 మధ్య పుట్టి ఉండాలి (9 నుండి 11 సంవత్సరాల మధ్య వయస్సు ఉండవలెను).

బి) యస్.సి. మరియు యస్.టి. కులాలకు చెందిన అభ్యర్థులు 01-09-2005 మరియు 31-08-2009 మధ్య పుట్టి ఉండాలి (9 నుండి 13 సంవత్సరాల మధ్య వయస్సు ఉండవలెను).

2) **ఆదాయ పరిమితి** : 2017-18 ఆర్థిక సంవత్సరానికి విద్యార్థుల తల్లిదండ్రుల / సంరక్షకుల సంవత్సరాదాయం గ్రామీణ ప్రాంతాలలో రూ.1,50,000/-, పట్టణ ప్రాంతంలో రూ.2,00,000/ మించి ఉండరాదు. సైనికోద్యోగుల పిల్లలకు ఆదాయ పరిమితి నిబంధన వర్తించదు.

3) 2017-18 విద్యాసంవత్సరంలో ప్రభుత్వ (లేదా) ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 4వ తరగతి చదువుతూ ఉండాలి.

## II) పాఠశాలలో ప్రవేశము :

1) విద్యార్థుల ఎంపికకు ప్రతీ పాత జిల్లా ఒక యూనిట్‌గా పరిగణింప బడుతుంది.

2) కొడిపల్లి పాఠశాలలో ప్రవేశమునకు గాను మత్స్యకార వృత్తికిచెందిన తెలంగాణ జిల్లాలలోని అన్ని వర్గాల విద్యార్థులు అర్హులు.

3) సర్వేల్ (నల్గొండ జిల్లా) రీజనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో ప్రవేశానికి, తెలంగాణలోని 31 జిల్లాలవారు అర్హులు. ఈ పాఠశాలలలో ప్రవేశానికి అభ్యర్థి ప్రతిభ, రిజర్వేషన్ ప్రాతిపదికన ప్రవేశాలు కల్పిస్తారు.

4) జిల్లా వారిగా ఆ జిల్లాలో చదువుచున్న విద్యార్థులకు ప్రవేశానికి అర్హతగల గురుకుల పాఠశాలల వివరములు యాజమాన్యాల వారీగా పట్టిక (Annexure-I)లో ఇవ్వబడినవి.

## III) ప్రవేశ పరీక్ష :

1) ప్రవేశ పరీక్ష 1. తెలుగు, 2. ఇంగ్లీషు, 3. గణితము, 4. మెంటల్ఎబిలిటీ (మానసిక సామర్థ్యం), 5. పరిసరాల విజ్ఞానములలో 4వ తరగతి స్థాయిలో 2 గం॥ల వ్యవధిలో 100 మార్కులకు అబ్జెక్టివ్ టైపులో ఉంటుంది. తెలుగు-20, ఇంగ్లీషు-25, గణితము-25, పరిసరాల విజ్ఞానము-25 మరియు మెంటల్ఎబిలిటి-5 మార్కులతో).

2) జవాబులు ఓ.యం.ఆర్. షీట్‌లో మాత్రమే గుర్తించవలెను (Bubbling).

3) విద్యార్థులకోసం నమూనా ప్రశ్నాపత్రము మరియు నమూనా ఓ.యం.ఆర్. జవాబు పత్రములు పట్టిక-II (Annexure-II) మరియు పట్టిక -III (Annexure-III)నందు ఇవ్వబడినవి.

4) ప్రశ్నపత్రము తెలుగు మరియు ఇంగ్లీషు మాధ్యమాలలో ఉంటుంది.

## IV) పరీక్ష కేంద్రాలు :

నిర్ణయించబడిన పరీక్ష కేంద్రాలలో పరీక్ష జరుగుతుంది.

## V) పాఠశాలల్లో ప్రవేశానికి ఎంపిక విధానం :

1) ప్రవేశ పరీక్షలో ప్రతిభ

2) రిజర్వేషన్ ప్రకారం

3) స్థానికత

4) ప్రత్యేక కేటగిరి, (మైనారిటీలు / అనాథ బాలబాలికలు / సైనికోద్యోగుల పిల్లలు)

5) విద్యార్థుల ఎంపికలో సమానమైన ర్యాంకు ఒకరికంటే ఎక్కువమందికి వచ్చినప్పుడు, పుట్టినతేది, గణితంలో మార్కులు, పరిసరాల విజ్ఞానంలో పొందిన మార్కులను పరిగణలోకి తీసుకుంటారు.

6) ఫిజికల్లీహ్యాండీక్యాప్డ్ (వికలాంగులు), సైనికోద్యోగుల పిల్లలకు సంబంధించిన రిజర్వేషన్‌లు ఆ యా కులానికి చెందిన రిజర్వేషన్ కోటాలోనే ఉంటుంది.

7) ఏదేని ఒక రిజర్వేషన్ కేటగిరిలో అభ్యర్థులు లేనియెడల, అట్టి రిజర్వేషన్ ఖాళీలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం తదుపరి రిజర్వేషన్ కేటగిరి అభ్యర్థులకు కేటాయిస్తారు.

8) ప్రత్యేక కేటగిరీలకు సంబంధించిన (అంగవైకల్య, అనాథ, సైనికోద్యోగుల పిల్లలు) ఖాళీలు మిగిలినచో అట్టి ఖాళీలను మెరిట్ ప్రాతిపదికన ప్రభుత్వ సూచనల ప్రకారం కేటాయిస్తా రు.

9) ఎంపికైన అభ్యర్థులు ప్రవేశానికి ఏ కారణం చేతనైనా అర్హులు కానిచో, అట్టి ప్రవేశాన్ని నిరాకరించుటకు కన్వీనర్ గారికి అధికారం ఉంది.

## VI) దరఖాస్తు చేయు విధానం :

1) అర్హులైన అభ్యర్థులు **http:/tgcet.cgg.gov.in** సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా క్రింది ప్రాథమిక వివరాలు అనగా :

1. అభ్యర్థిపేరు, 2. పుట్టిన తేది, 3. మొబైల్ నెంబరు ఖచ్చితముగా తల్లిదండ్రులదే ఇవ్వాలి (నెట్ సెంటర్‌ది ఇవ్వకూడదు), 4. సంబంధిత జిల్లాపేరు, 5. ఆధార్ నెంబరు నమోదు చేసి ప్రవేశ పరీక్ష రుసుము రూ.50/- (యాభై రూపాయలు) నెట్ బ్యాంకింగ్ /క్రెడిట్ కార్డ్ / డెబిట్ కార్డ్ ద్వారా చెల్లించిన తరువాత ఒక రిఫరెన్స్ ఐడి నెంబరు వెబ్‌సైట్ తెరమీద ఇవ్వబడుతుంది. వెంటనే దరఖాస్తు

ఫారం కనపడుతుంది. ఆ ఫారంలో అన్ని వివరాలు నింపాలి. పరీక్ష తేదికి 10 రోజుల ముందు నుంచి హాల్ టికెట్ పొందవచ్చును / డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. నింపిన దరఖాస్తు నమూనా కాపీని, హాల్ టికెట్‌ను ప్రింట్ తీసుకొని, భద్రపరచుకొనవలెను.

2) ఏ కారణంచేతనైనా (కరెంట్ పోవడం / సిస్టమ్ పనిచేయకపోవడం మొదలగునవి) వెంటనే దరఖాస్తు నింపలేనియెడల ఆ తరువాత ఆన్‌లైన్ చివరి తేది లోపల ఎప్పుడైనా దరఖాస్తు రిఫరెన్స్ ఐడి నెంబర్, పుట్టిన తేదీ వివరాలతో దరఖాస్తు నింపి హాల్ టికెట్ పొందవచ్చును.

3) రిఫరెన్స్ ఐడి నెంబర్ పొందినంత మాత్రాన దరఖాస్తు చేసుకున్నట్లు కాదు. అది కేవలం దరఖాస్తు రుసుము చెల్లించనట్లు తెలియజేయు నెంబరు మాత్రమే.

4) గడువు : ఆన్‌లైన్ ద్వారా తేది : 19-02-2018 నుండి 16-03-2018 వరకు దరఖాస్తు చేసుకోవచ్చును.

5) నమూనా దరఖాస్తు ఫారంను పట్టిక (Annexure-IV)లో ఇవ్వబడినది. తప్పులు దొర్లకుండా ఉండటానికి దరఖాస్తును నింపి, సరిచూసుకొని ఆ తరువాతే ఆన్‌లైన్ అప్లికేషన్ నింపాలి. విద్యార్థి పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, సంతకం స్కాన్‌చేసి నిర్ధేశించిన ప్రదేశంలో అప్‌లోడ్ చేయాలి.

6) దరఖాస్తు చేయు సమయానికి అభ్యర్థి కుల ధృవీకరణ, పుట్టినతేది ధృవీకరణ మొదలగు పత్రాలు (ఒరిజినల్) పొందియుండాలి. ఒకవేళ దరఖాస్తు చేసే సమయానికి లేని యెడల అట్టి వారు పైన తెలిపిన ధృవీకరణ పత్రాలు ప్రవేశ సమయానికల్లా పొంది యుండవలెను. ధృవపత్రాల ఒరిజినల్స్‌తో పాటు మెడికల్ సర్టిఫికేట్ ప్రవేశ సమయంలో సమర్పించాలి. లేనియెడల విద్యార్థి ఎంపిక రద్దు చేయబడును, ప్రవేశము కల్పించబడదు.

7) ఆన్‌లైన్‌లో కాక నేరుగా గురుకుల విద్యాలయాల సంస్థలకు గాని, గురుకుల పాఠశాలలకు గాని పంపిన దరఖాస్తులు పరిశీలించబడవు. అట్టి అభ్యర్థులను పరీక్షకు అనుమతించరు.

## VII) దరఖాస్తు నింపుటలో అభ్యర్థులకు కొన్ని ముఖ్య సూచనలు :

1) దరఖాస్తును ఆన్‌లైన్‌లో పంపడానికి ముందుగా నమూనా దరఖాస్తును నింపుకోవాలి.

2) పాస్‌పోర్ట్ సైజు ఫోటో (4.5 X 3.5) ను విద్యార్థి సంతకంతో సిద్ధంగా వుంచుకోవాలి.

3) దరఖాస్తును నింపునపుడు అభ్యర్థి వివరాలను జాగ్రత్తగా నమోదు చేయవలెను.

4) దరఖాస్తు నింపుటలో జరుగు పొరపాట్లకు అభ్యర్థి యొక్క సంరక్షకునిదే పూర్తి భాధ్యత.

5) తదుపరి ఏ విధమైన మార్పులు చేయబడవు.

6) ఒకసారి దరఖాస్తు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన తరువాత ఎలాంటి మార్పులకు తావులేదు. కావున దరఖాస్తు అప్‌లోడ్ చేయుటకు ముందే సరిచూచుకోవాలి.

7) ప్రవేశ పరీక్షకు హాజరైనంత మాత్రాన ప్రవేశమునకు అర్హులుకారు.

8) ఫోన్ నెంబరు ఖచ్చితంగా తల్లిదండ్రులలో ఒకరిది ఇవ్వాలి. (నెట్ సెంటర్‌ది ఇవ్వరాదు)

9) జిల్లాల పట్టిక (Annexure-V) ఇవ్వబడినది.

నోట్ : ఏ సమయంలోనైనా అడ్మిషన్ ప్రక్రియలో భాగంగా అవసరమైన మార్పులు / రద్దు చేయుటకు సంపూర్ణ అధికారము ప్రధాన కన్వీనర్‌కి కలదు.

విద్యార్థులు వారికి కేటాయించిన పరీక్షా కేంద్రములోనే పరీక్ష వ్రాయవలెను అట్లు కాక వేరే పరీక్షా కేంద్రములో వ్రాసిన యెడల వారి జవాబు పత్రాలు పరిశీలించబడవు.

**డా॥ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్**, ఐ.పి.ఎస్.

సెక్రటరీ, టిఎస్‌డబ్లుఆర్ఇఐఎస్ / ఛీఫ్ కన్వీనర్, TG Gurukul CET-2018

Secrtary TSWREIS & Chief Convenor